తర్వాత వెంటవున్న తెనుఁగుపిల్లలకి నాగేశ్వర్రావు, శనేశ్వర్రావు యిరుపార్టీ నాయకులుగా (అంటే పెన్నాపుర్జీలుగా) నిలబడి, బలిగుడి ఆట (ఆంధ్రగేమ్) ప్రారంభింతురు.

శనే—ఒరేయ్! నాగేశ్వర్రావ్! కూతకు మేమే వచ్చేది.

నాగే—ఎవరొస్తే యేంరా ?

శనే—ఒరే! బ్రాహ్మన్నా! కూ తిచ్చిరారా!

బ్రా—(దూకుడుగా కూతకు పోయి) భలీ బల్ చెడ్ గుడ్‌గుడ్ (అని కూ తిచ్చుచుండును)

తిక్క—(పట్టుకొనుటకు చూచుచుండును ?

నాగే—వద్దూ వద్దూ! పోని తిక్కన్నా!

తిక్క—(పట్టుకొనబోయి అవ్వుటగును)

శనే—(అవుటో అని బ్రాహ్మన్న నెత్తుకొని క్రిందపడును)

[అందఱు నవ్వుచూ చప్పట్లు కొట్టెదరు]

బ్రా—(ఆయాసపడుతూ చచ్చికూడా యెక్కిరింతలెందుకు ?

తిక్క—(నవ్వుచు) బ్రతికుండికూడా బోర్లపడ్డారని.

శనే—పడకుండావుండురు గాన్లే! కూతకు రండోయ్!

నాగే—మళ్ళీ పాయింటు మీకే వస్తుందనా ?

తిక్క—పాయింటు రాకపోయినా జాయంటు పేమంటు తాతాల్లేరా యీమాటు. (ఎగతాళిగా)

బ్రా—(ఉగ్రుడై) ఆఁ...కూతకు రా.

శక్క—(నవ్వుచు) భలీ బల్ చెడ్ గుడ్ (అని కూతిచ్చుచుండును)

బ్రా—(పట్టుకొనబోయి బోర్లపక్కలాబడి) చూస్తూవుంటావేంరా! శనేశ్వరా ?

తినే—నేను కోపు కాసుకోండే నీవట్లా తొందరపడట మెందుకురా?

బ్రా—ఆఁ! తిక్కన్న దేమిటిగాని నాగేశ్వర్రావు భరతంపట్టాలి తిక్కన్న ఓ లెక్కలోవాడా? జమలోవాడా?

శనే—అట్లా అనకు. పన్నాగాలు పన్ని మనమీఁద విఱుచుకు పడటానికి సిద్ధమౌతున్నవాడు వాఁడే!

[తాత ప్రవేశం]

తాత—మా నాగేశ్వర్రావ్ వచ్చాట్రా అబ్బాయ్!

బ్రా—(లేచి) లేఁడండీ తాతగారు!

శనే—(లేచి) ఎందుకండి?

తాత—ఎందుకా?...ఆ మద మేమిటో చూడటానికి. (పోఁబోవును)

బ్రా—ఏమిటో కనుక్కుందాం పిల్వరా!

శనే—తాతగారు!

తాత—(వెనక్కి తిరిగి) వచ్చాడా?...తిక్కన్న యెక్కడ చచ్చాడో!

బ్రా—ఏమిటండీ తాతగారు? నాగేశ్వర్రావ్ వస్తున్నాఁడు లెండి!

తాత—ఏడి?

శనే—వస్తాడులెండి. తిక్కన్నెందుకండి?

తాత—ఎందుకా?...అరదండాలు వేయించి ఖైదుకు పంపటానికి.

శనే—అదేమి వుపద్రవ మండోయ్?

తాత—ఆ తిక్కన్నతో మావాఁడు చేస్తున్న స్నేహామే వుపద్రవం తెచ్చిపెట్టింది.

బ్రా—అనుకున్నంతా అయిందీ?

శనే—కాదు మరీ!

తాత—తల్లిదండ్రుల్లేని పిల్లకదాఅని పెంచుతుంటే—

శనే—ఎవర్ని?

బ్రా—భారతిని రా!

చక్కదనమ్ముచేఁ బర వ
 శత్వములోఁ బడవేసి, రేఁబవల్
పెక్కు విధాల వేపుకొని
 బిక్క మొగమ్ముఁ దయారుఁ జేసి నల
దిక్కుల కంపి దుర్దశకు
 దింపెడిసానికి నీకు, ధేవ మే
ప్రక్కను లేదు లక్ష్మి ! కన
 రా ? మఱి మీ నటనా విశేషముల్.

[పెంటు ప్రవేశం]

పెంటు—హేంట్రా ! బాబూ ! సాలా గలాటాలో వుండార్మికే !

తిక్క—పాపిష్టిలక్ష్మివల్ల గలాటాలో నేవున్నా. విశేషాలేమిటి పెంటూ!

పెంటు—ఇశేషాల్కి హేమండీ ! బహుత్ అచ్ఛాగా వుంటాఘాలుం లుచ్ఛాగా మారిందిగా, మీంకే హింకా ఖ్యాల్ లేదండీ పండిత్ సాబ్ ?

తిక్క—(ఆదుర్దాగా) తెలియ లేదోయ్! ఏమిటది !

పెంటు—హేంట్రావుందీ బాబూ ! నాగేశ్వర్రావ ఘర్ సు సీతాది సూశారూ ?

తిక్క—ఇద్దఱూం చేరింది ?

పెంటు—ఖాశ్త్రిగా వొచ్చిన పిల్లాఅంటి.

తిక్క—ఆదిలక్ష్మి.

పెంటు—ఆ లచ్మీ యేమేళా ఖాలాగా పెట్టిందో బాబూ !

తిక్క—ఏం జరిగింది ?

పెంటు—హేం జర్గిందా ! తాంధాంఘూండ్కి హాంఖ్యా ఫెగ్గి ఖుఖ్యా తిర్గినై.

తిక్క—ఏం జేశాడు !

న్నలు ? ఆహా ! ఇంతటి స్వదేశ మాతృపూజాధురంధరుల్ని సంగ్రామరంగ పరాక్రమ వీరసింహుల్ని, సురుచిరాకార సుకుమార సౌందర్యవంతుల్ని, సులలిత వాఙ్మాధురీ దివ్యసాహిత్య కల్పతరువుల్ని, అన్యోన్యసాంగత్య సౌభ్రాతృత్వసాంప్రదాయ సద్యశోధనుల్ని, గన్న యీ దేశమాత ధన్యురాలు. కాని యీ దేశ గ్రామసీమల సౌభాగ్యమింత గొప్పగా లేకుండుట చేతనే, నేను కొంత గర్వించుచున్నాను. నా తెనుంగు దేశాన్ని చూచుకొని మురియుచున్నాను.

కలుషశత్రువుల విక్కని రుధిరమ్మును
    పొంగించి తడిపిన పోతుగడ్డ
మురుగు దీనజనాళి మొఖంలోని మోమును
    చివురింపజేసిన చేవనేల
సకల దిగ్గంధవ్యకీయశస్సుగంధంబు
    జగిని మర్పించిన మొగలికోట
కమ్మని సుకవి శుకపిక గానమ్ములు
    వెల్లివిరిసిన పవిత్రధరణి
లలిత నవరత్న తోరణములను గట్టి
ముద్దు లొలికెడి ముత్యాల ముగ్గు పెట్టి
వైరి గుండియపై జయభేరిం గొట్టి
నా తెనుంగు తల్లి చల్లని ఖ్యాతిగాంచె.

కాని దేశానపడి కష్టాలపాలై పస్తులతో రోజులు గడుపుకో లేక పిచ్చి అవతారం పట్ట నీవంటి వానిమాట యెవరు లెక్కపెడతారు. నీ దేశగౌరవం యెవరు మన్నిస్తారు ? ఈ అత్యంతమనోహర రాజవీథులు సువర్ణసౌధాలు నిన్ని మాదిరి చిన్నచూపు చూస్తున్న దానికి —

తాత—అవును గాని, భారతి యెక్కడుందో కనుక్కో ?

కాలి—ఏడా దిక్కులేకేనండి.

తాత—పుట్టిన లగాయితు మీరేదిక్కైనా విన్నమాట. ఏదీ? ఆభారతి నిట్లా పిలిపించు? అదేమిటో కాస్త అడిగిపోతా.

దుర్గ—రప్పిస్తాం గానండి. పంపించటానిక్కి మట్టుకు వీల్లేదు.

తాత—ఆ గడేకార్తైన భారతే మీకే పాఠాలు నేర్పి పలికిస్తున్నట్లుగా వుంది. పోదాం పదరా పెంటు! వీళ్ళు పంపించే దేమిటో ఆతమాషాకూడా యిప్పుడే చూద్దాం.

పెంటు—సూద్దాం లెండి. హీళ్ళకి ఫనిసూడందే నాళ్లాపెడ తాతా! ముందు నాకీ పోనీండి హీళ్ళ తమాసా సూస్తా.

(తాత పెంటు నిష్క్రమింతురు)

దుర్గ—ఎప్పుడూ సాక్ష్యాలు చెప్పుకొని తిక్కనున్నగారికి శిక్ష వేయించే! ట్లే కనపడుతున్నారు.

కాలి—నాగొంతులో ప్రాణముండగా ఆ కొంపకి రానీను. భారతమ్మను పిలు.

దుర్గ—అదిగో! వస్తున్నది. పాపం వీళ్ళకి కష్టకాలం యెప్పుడు గడచిపోతుందోగాని, యిరుపురి దుఃఖం పట్టలేకుండా వున్నాం రా అమ్మా!

[భారతి ప్రవేశం]

భార—(దుర్గ దగ్గరకొచ్చి) అమ్మా! నాకోసం మీ రిన్ని విధాల కష్టపడకపోతే విడిచిపెట్టరాదా!

బొమికలు పెట్టే రేబవలు
పొట్టకుబట్టెడుకూడు లేక, ప్రా
ణములకు శోషవచ్చి భువ
నమ్ములు మోసెడి కూలితల్లి

కూలి—(పట్టుకొని) ఏడకయ్యా! పొయ్యేది! నిలు! ఏడకెళ్తావెందుకే ఏంటో సెప్పు?

తాత—ఓరబ్బీ! నన్ను విడు బాగావుండదే!

దుర్గ—ఈ దుర్మార్గుడు (అని ఏడ్చును)

కూలి—ఏం చేశాడు?

తాత—ఏం చేశానా? మా పిల్లదానికి డబ్బుతీసుకోమన్నా, రవ్వీ? అన్ని విధాల మీతో చావొచ్చి పడ్డదే! విడు విడు, (విడలించుకొనును)

దుర్గ—అట్లా, డబ్బు తీసుకోమంటూ నచ్చి మీద పడ్డాడు.

కూలి—వీడేనా! (గుద్ది) చావరా.

తాత—అబ్బా? నేనే పాపం యెరగన్రా.

కూలి—(తన్ని) పానాల్తో పోతా యింకా! (తన్ని) పోయవాలంటా?

తాత—(ఏడుస్తూ) అరె నీచేతులు పడ (పోబోవును)

కూలి—(పట్టుకొని) నిన్ను యీల పానా లుండగా పోనిత్తానా నా గులాం (పట్టుకొని) చావ్.

తాత—ఆరి నీదుంప నీళ్లో తెగా. నీయిల్లువల్లకాడైపోను. చంపుతా న్రాక్రూ, (ఏడ్చును)

[భారతి ప్రవేశం]

భార—(పట్టుకొని) ఊరుకో బాబాయ్! కొట్టక, వదలిపెట్టు, (వేడుకొనును)

కూలి—(వదలి) ఆ భారతమ్మ మొగంచూచి వూరుకొంటున్నా, లేక పోతే (బిగ్గరగా) నీ చావ్.

తాత—(ఉలిక్కిపడి చతికిలపడి గడగడ లాడతాడు)

కూలి—నీచావ్ చూడందే వదిలేవాణ్ణా? పో (తన్ని) ఈణ్ణూంచి పాపిట్టి బాపనోడా.

